6



దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక -47 శనివారం 19 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## 10,500 కోట్లతో

# ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

**జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన -సీఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం**





హైదరాబాద్ **ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** :జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ-డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. మిగతాది 2లో...

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి

# అంతర్జాతీయ గుర్తింపు




**యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు**

**కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్**

**భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది.మిగతాది 2లో...

## ఫోర్త్ సిటీ పేరుతో

# రూ. 50 వేల కోట్ల దోపిడీకి కుట్ర



**యంగ్ ఇండియా పేరుతో నెహ్రూ కుటుంబం రూ. 2 వేల కోట్లు దోచుకుందని ఆరోపణ**

**రేవంత్ రెడ్డి 'యంగ్ ఇండియా' బ్రాండ్‌కు బండి సంజయ్ కౌంటర్**

**చేశారని విమర్శలు**

**ఓ బ్రాండ్ కావాలనుకుంటే దాని పూర్వాపరాలు తెలుసుకోవాలన్న బండి సంజయ్**

2లో.

# మహిళలకు పెద్దపీట

**బీఆర్ఎస్ రజతోత్సవ సభ...**

**నేతలకు కీలక సూచనలు చేసిన కేసీఆర్**

**ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ**

**వరంగల్ జిల్లా నేతలతో ఫామ్ హౌస్ లో కేసీఆర్ భేటీ**

**సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీలు కవిత, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లాకు చెందిన పలువురు నేతలు, మహిళా నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో సమావేశమయ్యారు. రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు, సభను విజయవంతం చేయడంలో వారి భాగస్వామ్యం, కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు.



2లో.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం



2లో.

**కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు**

**పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం**

**నగరంపై క్యుములోనింబస్ మేఘాలు ఆవరణ**

## జెఇఇ మెయిన్‌లో

# కీ కిరికిరి

**మళ్లీ కీ విడుదల**

**నేడు ఫలితాలు**

హైదరాబాద్ : జెఇఇ మెయిన్ సెషన్- 2 పరీక్షల తుది కీ మళ్లీ విడుదలైంది. తొలు త గురువారమే జెఇఇ మెయిన్ రెండో సెషన్ పేప ర్ -1కు సంబంధించిన తుది కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) విడుదల చేసినప్పటికీ.. కొద్దిగంటల్లోనే తొలగించింది. ఇందుకు కారణమేంటో తెలపకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర గందరగోళానికి గురైన విషయం తెలిసిందే.




# ఈ-వ్యర్థాల రీసైకిల్

**'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు**

**ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర**

**ఒక్కో నెల ఒక్కో థీమ్**

**ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్**



2లో.

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

- **మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా**
- **ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. మిగతాది 2లో...



# ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

## రెవెన్యూ మంత్రి పొంగులేటి హెచ్చరిక

హైదరాబాద్,**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకంలో అవకతవకలకు పాల్పడే ఎలాంటి వారినైనా ఉపేక్షించమని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.... ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో అక్రమాలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి కాకుండానే తప్పుడు సమాచారాన్ని అప్‌లోడ్ చేసిన బిల్ కలెక్టర్



# 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటి భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ- డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్మిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిలో విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ-డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్‌ఎస్‌ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది.

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)




శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఎందుకు పోటీ- చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ-చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో హైటెక్ సిటీ-లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరు-కై-న రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్‌ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు- కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు- వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు-బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు- సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు. సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

**కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు**

**పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం**

**నగరంపై క్యులోనింబస్ మేఘాలు ఆవరణ**



హైదరాబాద్ **ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్‌ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు- కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఎరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ-, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట



**ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్**

గజ్వేల్**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆ÷- సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు-, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-వ్యర్థాల రీసైకిల్

**'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు**

**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):**
ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.
"స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్" అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు సహించం

(మొదటి పేజీ తరువాయి)

జగదీష్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేయగా.. జిల్లా పంచాయతీ అధికారి జగదీష్‌ను విధుల నుంచి తొలగించారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 18 మంది లబ్ధిదారులు బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేశారనే తప్పుడు సమాచారాన్ని ఆన్‌లైన్ లో నమోదు చేశారని, దీనిపై సంబంధిత బిల్ కలెక్టర్ కు మెమో జారీ చేయగా పొరపాటు-న ఈ సమాచారాన్ని అప్ లోడ్ చేయడం అయిందని సంజా యిషి ఇవ్వడంతో ఆ బిల్ కలెక్టర్ ను ఉద్యోగాన్ని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు- జిల్లా పంచాయతీ అధికారి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి అలసత్వం వహించే ఎంతటి వారినైనా సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# జెఇఇ మెయిన్‌లో కీ కిరికిరి

**మళ్లీ కీ విడుదల నేడు ఫలితాలు**




**(మొదటి పేజీ తరువాయి)**దీంతో ఎన్‌టిఎ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ పెద్ద ఎత్తున విమర్శలు వ్య క్తమయ్యాయి. తాజాగా శుక్రవారం మధ్యాహ్నం మరోసారి తుది కీని విడుదల చేసిన ఎన్‌టిఎ, ఫిజిక్స్‌లో రెండు ప్రశ్నలను విరమించుకున్నట్లు పేర్కొంది.జెఇఇ మెయిన్ పరీక్షల షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రకారం గురువారం(ఏప్రిల్ 17) నాటికి ఫలితాలు విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ.. నిర్ణీత గడువులోగా ఫలితాలు వెల్లడించడంలోనూ ఎన్‌టిఎ విఫలమైందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో శుక్రవారం ఉదయం స్పందించిన ఎన్‌టిఎ..శనివారం(ఏప్రిల్ 19)లోగా ఫలితాలు విడుదల చేయనున్నట్లు 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. అలాగే, ఈ మధ్యాహ్నం 2 గంటల కల్లా తుది కీ విడుదల చేస్తామని ప్రకటించడంతో విద్యార్థులు ఎదురుచూశారు. అయితే, తుది కీని సైతం చెప్పిన సమయం కన్నా గంటకు పైగా ఆలస్యంగా విడుదల చేయడంతో ఎన్‌టిఎ తీరుపై పలువురు నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌ఐటిలు, ట్రిపుల్ ఐటిల్లో బి.ఇ/బి.టెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏప్రిల్ 2, 3, 4, 7, 8 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 11న ప్రాథమిక కీ విడుదల చేసిన ఎన్‌టిఎ.. ఈ నెల 13వరకు అభ్యంతరాలను స్వీకరించింది. రెండో విడత పరీక్షలకు దాదాపు 10 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

జర్నలిస్ట్ వార్త
RNI NO: TELTEL/2023/87607
శనివారం 19 ఏప్రిల్ 2025

# స్వశక్తితో ఎదగడానికి వ్యాపారాలు తోడ్పడుతాయి

### కుండ బిర్యాని రెస్టారెంట్ ప్రారంభించిన ఎంపీ,ఎమ్మెల్యే



**హనుమకొండ/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండసుబేదారిలో నిర్వాహకులు సత్య, కిరణ్, శ్రీనివాస్ లు నాయుడు కుండ బిర్యాని రెస్టారెంట్ 36వ, బ్రాంచ్ ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై బిర్యాని సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా: కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే వ్యాపారం బాగుంటుందని చెప్పారు. స్వశక్తితో ఎదగడానికి వ్యాపారాలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. అనంతరం నిర్వాహకులను వారు అభినందించారు.ఈ ప్రారంభోత్సవానికి 60వ, డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కేఆర్.దిలీప్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి అరెస్ట్

### - రిమాండ్ తరలించిన పోలీసులు
### - అభినందించిన భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్




**భూపాలపల్లి/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** కాటారం మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన ఒడేటి మల్లక్క 67సం: రాలు అనే వృద్ధురాలు ఇటీవల హత్యకు గురైన సంగతి తెలిసిందే. శుక్రవారం హత్యకు పాల్పడిన నేరస్థున్ని కాటారం పోలీసులు అదుపులోకి తీసుకుని, రిమాండ్ తరలించారు. హత్య ఘటనలో భాగంగా మృతురాలి కూతురు ముల్కల శ్రీదేవి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జరిగిన హత్య కేసును సవాలుగా తీసుకున్న కాటారం పోలీసులు వారం రోజులు గడవక మునుపే కేసును చేదించారు. కొమురం భీం అసిఫాబాద్ జిల్లా బారెగూడ గ్రామం కాగజ్ నగర్ కు చెందిన మొరలే శివ 42సం: రాలు అనే వ్యక్తి వృద్ధురాలని హత్య చేసినట్లుగా ప్రాథమిక విచారణను పోలీసులు చేదించారు. నేరస్థుడు మృతురాలి కోడలితో ఉన్న పరిచయం కారణంగా హత్యకు పాల్పడినట్లు నిర్ధారించారు. ఆస్తి తగాదాల కారణంగా మృతురాలి పోడలే అత్తను కడతేర్చినట్లు చిత్రీకరించడానికి నేరస్తుడు ప్రయత్నించాడు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ కేసును చేధించేందుకు క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ బ్యూరో, డాగ్ స్క్వాడ్, నేర స్థలాన్ని పరిశీలించి నేరానికి సంబందించిన వస్తువులను సిజ్ చేయడం, తద్వారా నేరస్తున్ని గుర్తించడం జరిగిందన్నారు. టాలెంట్ ప్రదర్శించి, ఈ కేసును సులువుగా చేధించిన కాటారం డీఎస్పీ రాం మోహన్ రెడ్డి, సిఐలు నాగార్జున రావు, రాంచందర్ రావు, ఎస్సైలు అభినవ్, శ్రీనివాస్ లను ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అభినందించారు.

# రాజీవ్ యువ వికాసంపై అధికారులతో సమీక్ష

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకంపై మండల్ లేవల్ కమిటీ ద్వారా పారదర్శకంగా యూనిట్స్ ఎంపిక జరగాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. నియుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఇడిఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



**పర్వతగిరి/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని ఐకెపి ఎపిఎం కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని చౌటపల్లి, సోమారం, దౌలత్ నగర్ గ్రామాల్లో దాన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న ధాన్య రకానికి రూ.2320తో పాటు రూ.500 బోనస్ కలిపి ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. కామన్ గ్రేడ్ కి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని తాలు లేకుండా, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ , వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, సీసీలు కాంతయ్య, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### - రైతులకు హార్వెస్టర్ ద్వారా వరి కోత విధానంపై అధికారులు అవగాహన కల్పించాలి
### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా











**వరంగల్/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** నెక్కొండ మండలం గోట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలు నిర్వహించే గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో 2 లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణ త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని, గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలం కాబట్టి వీలైనంతవరకు నీడ పట్టున ఉండాలని రైతులకు సూచించారు. ప్రజల సంక్షేమం, రైతు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి, ప్యాడి క్లీనర్లను పూర్తిస్థాయిలో ఉపయోగించి, ధాన్యంలో తాలు లేకుండా 17శాతం మాయిశ్చర్ తగ్గకుండా, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# సంపూర్ణ ఆరోగ్యబీమా దిశగా 'బూర్గుమళ్ల'

- ఆరోగ్యబీమా వైపు గ్రామం మొగ్గు
- ఇప్పటికే 150కి పైగా పాలసీలు
- ఆరోగ్యబీమాపై పెరుగుతున్న ఆసక్తి

**పర్వతగిరి/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** ఆరోగ్యబీమాపై పట్టణ వాసులకే అంతగా ఆసక్తి లేని ప్రస్తుత తరుణంలో మారుమూల పల్లెవాసుల్లో ఆరోగ్యబీమా తీసుకోవాలనే చైతన్యం కలిగింది. దీంతో వరుసగా ఒక్కొక్కరూ కుటుంబాల వారీగా బీమా తీసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామంలో సుమారు 150కి పైగా పాలసీలు తీసుకున్నారు. దీంట్లో 8 మంది వరకు వివిధ అనారోగ్యబారిన పడగా హాస్పిటల్లో చికిత్స పొంది, క్లెయిమ్లు చేసుకున్నారు. వీరిని చూసి మిగతావారు సైతం ఆరోగ్యబీమా తీసుకునేందుకు ముందుకువస్తున్నారు. పర్వతగిరి మండలంలోని బూర్గుమళ్ల గ్రామస్థులు ఆరోగ్యబీమా తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

## ఆరోగ్యబీమా అవసరం

ప్రస్తుత పరిస్థితుల్లో ఎప్పుడు ఎవరికి ఎలాంటి జబ్బు చేసి హాస్పిటల్లో లో పడతారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. కరోనా అనంతర పరిస్థితుల్లో అలాంటి భయాలు మరింతగా పెరిగి పోయాయి. అకస్మాత్తుగా జబ్బుపడి ఆసుపత్రిలో చేరితే లక్షలకు లక్షలు బిల్లులు చెల్లించాలంటే సామాన్యులకు భారం మోయలేని పరిస్థితి. దీంతో ఆరోగ్యబీమా తీసుకుంటే ఆసుపత్రుల్లో ఆ మేరకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందుతుంది. కేవలం వేలు పెట్టి ఆరోగ్యబీమా తీసుకుంటే లక్షల్లో కవరేజ్ వస్తుండడంతో పాలసీల వైపు మొగ్గు చూపుతున్నారు. వ్యక్తిగత పాలసీలతో పాటు కుటుంబపాలసీలు సైతం అందుబాటులో ఉండడంతో కుటుంబం మొత్తం కవరేజీ ఉం డేలా బీమాపాలసీలను తీసుకుంటున్నారు. కేవలం జబ్బుపడి ఆసుపత్రుల్లో చేరడమే గాకుం డా ప్రమాదాలు, పాముకాట్లు, కుక్కకాట్లు తదితరాలకు సైతం చికిత్సలు తీసుకోవచ్చు.

## ఆరోగ్యబీమా వైపు గ్రామం మొగ్గు

మండలంలోని బూర్గుమళ్ల గ్రామస్థులు అధికశాతం ఆరోగ్యబీమా వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామానికి చెందిన కాగు విద్యాసాగర్ అనే వ్యక్తి పలు కంపెనీలకు చెందిన ఆరోగ్యబీమాలు అందించే ఏజెంట్గా పనిచేస్తున్నారు. గ్రామానికి చెందిన ఒక వాట్సప్ గ్రూపు ద్వారా ఆరోగ్యబీమాతో చేకూరే ప్రయోజనాలను ప్రతీరోజూ గ్రామస్థులకు అవగాహన కల్పిసు బిన్నారు. 'మెజిమో మీడియా యాడ్స్' ఆధ్వర్యంలో గ్రామాల్లో వ్యాన్కు స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. దీంతో ఆరోగ్యబీమాపై వారికి అవగాహన కల్పించడంతో వరుసగా పాలసీలు తీసుకుంటున్నారు.

## రూ.2 లక్షల ఉచిత వైద్యం అందింది

రాంపల్లి కుమార్, గ్రామస్థుడు యాక్సిడెంట్ కావడంతో గాయాలైనాయి. వైద్యం కోసం ఆసుపత్రిలో చేర్పించగా ఆరోగ్యబీమా తీసుకుని ఉన్న కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో రూ.2 లక్షల వరకు బిల్లు అయినా ఉచితంగా ట్రీట్మెంట్ అందింది. బీమా కంపెనీ వారే బిల్లు చెల్లించారని అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ప్రమాద పరిస్థితుల్లో ఆరోగ్యబీమా ప్రతీ ఒక్కరికీ అవసరపడుతుందని వారు సూచిస్తున్నారు.

## కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితవైద్యం

రాజోజు వెంకట్ చారి తన భార్యకు జ్వరం రావడంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చేర్పించారు. రూ.2.50 లక్షల బిల్లు అయినప్పటికీ ఆరోగ్యబీమా ఉండడంతో వారే చెల్లించారని అంటున్నారు. ఆరోగ్యబీమా ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచితంగా వైద్యం అందుతుందని చెబుతున్నారు. ప్రస్తుత రోజుల్లో అందరూ ఆరోగ్యబీమా తీసుకోవాలని అంటున్నారు.

## గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నాం

### కాగు విద్యాసాగర్, బీమా ఏజెంట్



ఆరోగ్యబీమా తీసుకుంటే అందే ప్రయోజనాలను గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. దీంతో అధికశాతం గ్రామస్థులు ఆరోగ్యబీమా తీసుకుంటున్నారని తెలిపారు. కేవలం తక్కువ ప్రీమియంతో అధిక కవరేజ్ ఉండడంతో గ్రామస్థులు ఆసక్తి చూపుతున్నారని అభిప్రాయపడ్డారు. ఆసుపత్రుల్లో వైద్యం పొందితే రోజుల వ్యవధిలో క్లెయిమ్లు అందుతున్నాయని చెప్పారు. ఏ వయసు వారైనా ఆరోగ్యబీమా తీసుకోవచ్చని చెబుతున్నారు.

# పార్లమెంట్ సాక్షిగా బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుంది

- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి పోరాడుతున్నాం
- ప్రధాని బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మోడీ రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు
- రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలి
- రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరుచుకోవాలి
- రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావలసిందే
- పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**హనుమకొండ/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** రాజ్యాంగ పరిరక్షణకే జై భీమ్ జై బాపు జై సమ్మిదాన్ కార్యక్రమమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ లోని 49,50వ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రకాష్ రెడ్డిపేట ఆటో స్టాండ్ జంక్షన్ నుండి జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వహించిన పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించి చెప్పడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ రక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కులాలు, మతల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ బిజెపి పార్టీ రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. మోడీ మూర?త్వపు పాలులను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గుజరాత్ లో ఉన్న 60 శాతం మందికి బిజెపిని ఓడించాలని ఉద్దేశం ఉందని గుర్తు చేశారు. దేశ ప్రజలకు ప్రేమ పంచాలనే సదుద్దేశంతో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని వెల్లడించారు. ఈ పోరాటం మనకోసమే కాదు మన భవిష్యత్తు తరాల కోసమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ సైనికులగా పనిచేసి రానున్న ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం గ్రామంలోని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజమల్లా రెడ్డి, మహమ్మద్ అఫ్సర్, కార్పొరేటర్లు నెక్కొండ కవిత కిషన్, మానస ఇనుగుల మానసా రాంప్రసాద్, డివిజన్ కో-ఆర్డినేటర్లు నాయిని లక్ష్మా రెడ్డి బండారి జనార్ధన్ గౌడ్, దొంతి తిరుపతి రెడ్డి, మహమ్మద్ బషీర్, మహమ్మద్ ఫయ్యాజ్, మాజిద్ మిర్జా, రాము, దివ్య, సునీత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యేసు మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి

## ఫాదర్లు నిఖిల్, ఫాదర్ నితిన్

**తల్లాడ/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**యేసు మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలనిఫాదర్లు నిఖిల్, ఫాదర్ నితిన్ అన్నారు. శుక్రవారం

తల్లాడ మండలం నూతనకల్ లాస్ లేటు మాత దేవాలయంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులు శిలువ ప్రయాణంలో మార్గం మధ్యలో శిలువ మోసి క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విచారణ గురువులు నిఖిల్ ఫాదర్ మాట్లాడుతూ.

గుడ్ ఫ్రైడే క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసకులకి ప్రాథమికంగా . ఈ సెలవు దినం పవిత్ర వారం మన్నారు. సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచరించబడుతుంది, తరచుగా పాసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిపోలుతుంది. దీనిని హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలువబడుతుంది, ఈ సందర్భంగా మిట్టపల్లి నిర్వహించిన గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ ప్రయాణంలో పాల్గొని శిలువ మోయటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తారని తెలిపారు. యేసు మార్గంలో



ప్రతి ఒక్కరు నడవాలని ఆ యేసు క్రీస్తు శిలువ వేయబడి ప్రజలకు మార్గదర్శక లిచింది ప్రపంచ మానవాళి కోసం ఆయన పాటుపడిన తపన ప్రజలను చరసాల నుంచి విడిపించి అతను శిలువ వేషారాణి తానుచపిన మార్గం లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు.

**సిలువ మోయడం నా అదృష్టం... నార పోగు ప్రసాద్.**

శుభ శుక్రవారం రోజు శిలువ వేయపడ్డ రోజు నేను యేసు సిలువ మోయడం నా అదృష్టంగా భావిస్తున్నానని నార పోగు ప్రసాద్ అన్నారు.

శిలువను మోయటం నా పూర్వజన్మ సుకృతం భావిస్తున్నానని సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , లాస్ట్ డేట్ మాత విచారణ గురువులు నిఖిల్ ఫాదర్ సహాయకులు గురువులు నితిన్,
ఉపదేశకులు అంతోని, దాసు ,అంతోని , బిల్లుపాడు నూతనకల్లు గూడూరు రామచంద్రపురం తెల్లగవరం



పాయపూర్ గ్రామాల సంఘ పెద్దలు పాల్గొన్నారు.
మహిళలు యువకులు
పూజా కార్యక్రమాలు లో సంఘం పెద్దలు మోజేష్, జంగం మార్కు ప్రకాష్ సంతోష్ మరియు నూతనకల్లు కోడూరు రామచంద్ర పురం సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. - బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి.**





**రాయపర్తి/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విఫలం అయ్యాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూనవత్ నర్సింహ నాయక్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలకు నమ్మి ప్రజలు గెలిపిస్తే ఒక్క హామీ పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యే లు అందరు అసంతృప్తి తోనే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ దొంగ హామీలకు మోసపోయామని ప్రజలు మదనపడుతున్నారని అన్నారు. ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో జరిగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు, మాజీ ఎంపీపీ జి నుగు అనిమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎస్ ఆర్ ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రా%శే%చందర్, క్రమ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రాము, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో భారీగా అంబర్ ,గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**-కీరాణం దుకాణంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు.**
**-సుమారు లక్షన్నర విలువగల నిషేధిత అంబర్, గుట్కాలు స్వాధీనం.**
**-మణికంఠ కిరాణం యజమాని దొడ్డ పుష్పలీలపై కేసు నమోదు.**
**-వివరాలు వెల్లడించిన టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్**



**నర్సంపేట/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**నర్సంపేటలో భారీగా అంబర్ ,గుట్కా ప్యాకెట్ల పట్టుకోవడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ నిషేధిత అక్రమ అంబర్,గుట్కా, తంబాకు నిలువలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పలు కిరాణం దుకాణాలు, పాన్ షాపులు, వివిధ హోల్ సేల్ దుకాణాలలో అక్రమ అంబర్,గుట్కాలు నిల్వలను టాక్స్ ఫోర్స్ అధికారులు, పోలీసుల దాడుల్లో లభ్యం అవ్వడం కొద్దిరోజుల తర్వాత ఆ అమ్మకాలు మరింత పెరగడం హాట్ టాపిక్ గా మారింది. కాగా నర్సంపేట పట్టణంలో భారీ ఎత్తున నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకోవడం పలు అనుమానాలకు దారి తీస్తున్నది. నర్సంపేట పట్టణంలో ఒక కిరాణంలో దాడులు నిర్వహించి సుమారు 1,59 వేల రూపాయల విలువగల అంబర్ గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డుకు గల మణికంఠ కిరాణం దుకాణంపై పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి నిషేధిత అక్రమ అంబర్ గుట్కాలను స్వాధీనం చేసుకొని కిరాణం షాపు యజమాని దొడ్డ పుష్పలీలపై కేసు నమోదు చేసినట్లు టాక్స్ ఫోర్స్ ఏసీపి మధుసూదన్, తెలిపారు. ఇలాంటి అక్రమ నిషేధిత అంబర్, గుట్కాలను నిలువచేసిన,అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ సిఐ శ్రీధర్,నర్సంపేట ఎస్ ఐ గూడ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు గ్లోబల్ గుర్తింపు

హైదరాబాద్,**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త)::**
రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జిఐఏ) గ్లోబల్ గుర్తింపు పొందింది. ఎయిర్‌పోర్టు కార్బన్ అక్రెరేడిటేషన్ (ఏసిఏ) ప్రోగ్రాంలో అత్యున్నతమైన లెవల్ 5 కార్బన్ అక్రెడిటేషన్‌ను ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్‌తో ఈ గుర్తింపును దక్కించుకుంది. విమానాశ్రయాలు తమ కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను అంచనా వేయడానికి ఈ ఏసిఏ ప్రోగ్రాం స్టాండర్డ్‌గా పరిగణిస్తారు. ఇందులో మొత్తం ఏడు స్థాయిలు ఉంటాయి. లెవల్ ఒకటిలో మ్యాపింగ్, లెవల్ 2లో రిడక్షన్, లెవల్ 3లో ఆప్టిమైజేషన్, లెవల్ 3ంలో న్యూట్రాలిటి, లెవల్ 4లో ట్రాన్స్‌ఫార్మేషన్ , లెవల్ 4ంలో ట్రాన్సిషన్, అత్యున్నతమైన లెవల్ 5 గుర్తింపు ఇస్తారు. ఈ లెవల్ 5 గుర్తింపులో భాగంగా జిహెచ్ఐఏఎల్ విమానాశ్రయం ఏసిఐ ఆసియా–





పసిఫిక్ అండ్ మిడ్లీస్ట్ ప్రాంతంలో ఈ స్థాయిని పొందిన టాప్ నాలుగు విమానాశ్రయాల్లో ఒకటిగా నిలిపింది. ఇది ఆర్‌జిఐఏ గ్లోబల్ క్లైమేట్ గోల్స్‌తో అనుసంధానమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని శంషాబాద్ విమానాశ్రయ అధికారులు తెలిపారు. స్రోప్ 1, స్రోప్ 1లో భాగంగా కార్బన్ ఉద్గారాలను నెట్ జీరో స్థాయిలో కొనసాగించడమే కాకుండా, 2050 లేదా అంతకంటే ముందే స్రోప్ 3లో ఉద్గారాలను నెట్ జీరోగా మార్చే దిశగా ఈ ఎయిర్‌పోర్టు కృషి చేసిందని ఏసిఏ ప్రోగ్రాం తన స్టాండర్డ్‌తో పేర్కొంది. ఈ సందర్భంగా జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్ ఈడి అండ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, ఏసిఐ ఆసియా పసిఫిక్ అండ్ మిడ్లీస్ట్ ప్రెసిడెంట్ ఎస్‌జికె కిషోర్ మాట్లాడుతూ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ స్రోప్1 %ఢ% 2 ఉద్గారాలను నెట్ జీరోగా ఉంచేందుకు కృషిని చేస్తూనే, స్రోప్ 3 నెట్ జీరో లక్ష్యాన్ని 2050 నాటికి సాధించేందుకు స్టేక్‌హోల్డర్లతో కలిసి పనిచేస్తుందన్నారు. ఏసిఐ ఆసియా పసిఫిక్ అండ్ మిడ్లీస్ట్ డైరెక్టర్ జనరల్ స్టెఫానో బారోన్సీ మాట్లాడుతూ పర్యావరణ స్థిరత్వంలో భారతీయ విమానాశ్రయాలు ముందుండటం గర్వకారణమన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి.

**- ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ.**



**ములుగు/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** జర్నలిస్టులకు ఇంటి స్థాలాలు డబుల్ బెడ్రూమ్స్ కేటాయించాలిని ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీఅన్నారు. ఐజేయూ టియుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భూ భారతి కార్యక్రమం ప్రారంభోత్సవానికి రెవెన్యూ శాఖ. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ. ఎంపీ బలరాం నాయక్. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ లు హాజరు కావడంతో ఐజేయూ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ. జిల్లా ఉపాధ్యక్షులు బేతి సతీష్. గంపల శివ కుమార్. సాయిని శ్రీనివాసు. మధరి సురేష్. పిట్టల మదుసుదన్. సృజన్. అఫ్జల్ పాషా. తదితరులు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలిని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రులు ఈ నెల చివరి వారంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు. ఇండ్లు మంజూరు చేయడం కోసం కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సేవలు అందించడంలో ముందు ఉండి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తునారు అంటూ జర్నలిస్టుల సేవలను అభినందించారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా ప్రజల సమస్యలు పరిష్కర%శీ% కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట భూ భారతి చట్టం ఒక వరం: ఎమ్మెల్యే జీఎస్సార్



**ములుగు వెంకటాపూర్/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**
రైతుల పాలిట భూ భారతి చట్టం ఒక వరమని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం కేంద్రములోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి సీతక్క ,మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జీఎస్సార్ హెలిప్యాడ్ దగ్గరకు వెళ్లి మంత్రులను కలిసి స్వాగతము పలికారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దేశంలో భూ భారతి చట్టం రోల్డ్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు . ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్రపోకుండా మేధావులతో కలిసి భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆనాడు ఇందిరమ్మ హయాంలో పేదలకు ఇచ్చిన వ్యవసాయ భూములను కొంత మంది కబ్జా చేశారు. ధరణి పేరుతో గతంలో అసైన్డ్ భూములను కబ్జా చేశారు. ఆ భూములను తిరిగి పేదవాడికి చెందే విధంగా చూస్తామన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టానికి, భూ భారతి చట్టానికి ఎంతో తేడా ఉందని, భూ భారతి చట్టం రైతు భూ సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని ఎమ్మెల్యే గారు తెలిపారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో , మన సాక్షిగా పేదవారికి మేలు చేయాలని అద్భుతమైన ఈ చట్టాన్ని చేసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే కలెక్టర్లను పిలిచి భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే విచారణ చేపట్టాలి:కెటిఆర్

హైదరాబాద్,**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త)::**



%కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే విచారణ చేపట్టాలని ప్రధాని మోడీకి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. పర్యావరణంపై ప్రధాని మోదీకి ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన సమయం ఇది అని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంత విషయంలో మోడీ ఆవేదన కేవలం మాటలకే పరిమితం కాకుండా భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టి కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలిలో జరిగిన విధ్వంసం విషయంలో తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసం పైన ప్రధానమంత్రి మాట్లాడింది కేవలం బూటకం కాకుంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలి అంశం కేవలం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు అని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10 వేలకోట్ల ఆర్థిక మోసం అని పేర్కొన్నారు. ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సిబిఐ ఆర్‌బిఐ, సెబి, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆర్గనైజేషన్ సంస్థలకు ఆధారాలతో సహా కాంగ్రెస్ చేసిన రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం గురించి తెలియజేశామని తెలిపారు. సుప్రీంకోర్టు పంపించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కూడా ఈ అంశంలో ఆర్థిక అవకతవకలు జరిగిన అంశాన్ని నిర్ధారించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థల విభాగాల స్వతంత్ర విచారణ చేయాలని సూచించిందని గుర్తు చేశారు. నగరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అని, అయితే నిస్సిగ్గుగా, అక్రమంగా వ్యవస్థలను మోసం చేసి పర్యావరణ విధ్వంసం చేసిన రేవంత్ రెడ్డి లాంటి నాయకులను ప్రజల ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానించారు. కంచ గచ్చిబౌలిలో చేసిన రూ.10 వేల కోట్ల ఆర్థిక అక్రమాల పైన వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ ఒక్కటిగా కాదని%ూ% కుమ్మక్కు రాజకీయాలు చేయడం లేదని నిరూపించుకోవాలని కెటిఆర్ పేర్కొన్నారు.

# కోతుల దాడిలో వృద్ధురాలు మృతి



రాయపర్తి/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త): మండలంలోని పేర్కవేడు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. మండలంలోని పేర్కవేడు గ్రామానికి చెందిన దురిశెట్టి మల్లమ్మ (72) కోతులు దాడి చేయడంతో వృద్ధురాలు తీవ్ర గాయాలతో మృతి చెందింది. వృద్ధురాలికి కుమారుడు, నలుగురు కూతుర్లు ఉండగా కుమారుడు హైదరాబాదులో నివసిస్తున్నాడు. గ్రామంలో వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తుంది. గత వారం రోజుల క్రితం వేడి నీళ్లు పట్టుకొని స్నానానికి వెళ్తున్న క్రమంలో బాత్రూం లో వృద్ధురాలి మీద కోతులు ఒకసారిగా దాడి చేశాయి. కోతుల దాడితో పాటు, వేడినీళ్లు మీద పడి తీవ్ర గాయాలు కావడంతో బంధువులు చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఆస్పత్రి నుండి ఇంటికి వచ్చిన వృద్ధురాలు గురువారం రాత్రి మృతి చెందింది. వృద్ధురాలు మృతి తో వారి కుటుంబంలో తీవ్ర విశాదాచాయలు అలుముకున్నాయి.

# నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎర్రబెల్లి



**రాయపర్తి/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ కూతురు శ్రీ కల్పన - ప్రసాద్ వివాహం కిష్టపురం %శ% రోడ్డు వి ఆర్ గార్డెన్ లో జరుగగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మండల ఎన్నికల ఇన్చార్జ్ గుడిపూడి గోపాల్ రావు, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎలా మంచి శ్రీనివాస్ రెడ్డి, గారే నర్సయ్య,ఐత రాంచందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే వెంకటరావు పుట్టినరోజు వేడుకలు



**కల్లూరు/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** ఘనంగా సత్తుపల్లి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు పుట్టినరోజు వేడుకలు జరిగాయిమండలం పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన సాయిని రామారావు కల్లూరు నూతన బస్టాండ్ లో శుక్రవారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినారు. ప్రయాణికులు ,ఆర్టీసీ సిబ్బంది వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు వారికి స్వాంతన కల్పించాలని సంకల్పతో మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల ప్రయాణికుల తరఫున మజ్జిగ దాత అయిన సాయిని రామారావుకి ప్రత్యేకమైన అభినందనలు ధన్యవాదాలు. తెలిపారు.

### భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

# ఐటీడీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ బానోత్ శరత్ నాయక్




వరంగల్/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త): వరంగల్ భద్రకాళి దేవస్థానాన్ని శుక్రవారం ఐటీడీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ భానోత్ శరత్ నాయక్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శరత్ నాయక్ కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో శరత్ నాయక్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి, ప్రసాదములు అందజేశారు.

# మూగ జివాలకు ఆహారం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు.





**సత్తుపల్లి/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** నియోజకవర్గం,పెనుబల్లి మండలంలోని నీలాద్రి గుడి దగ్గర అడవి ప్రాంతం లో మూగ జివాలకు శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.మూగ జివాలకు ఆహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగా జీవులకు హాహారం అందించడం మాకు ఎంతో సంతోషం గా ఉంటుందాన్నారు. ఎవరైనా ఫంక్షన్స్ లో ఒక వేళ ఉండిన ఆహారం మిగిలిపోతే వాటిని మీ దగ్గర లోగల మూగ జీవాలు ఉన్న ప్రాంతాలలో ఆహారం అందించాలని సూచించారు.

# వంట చేస్తుండగా అగ్ని ప్రమాదం





సత్తుపల్లి/ఏప్రిల్18(జర్నలిస్టు వార్త): సత్తుపల్లి పట్టణం లోని ఓ ఇంట్లో వంట చేస్తుండగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక సీఎస్ఐ చర్చి ఎదురుగా నివాసం ఉంటున్న ఆలవల ప్రశాంత్ ఇంట్లోని కిచెన్ లో వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో భయభ్రాంతులకు గురయ్యారు. సమయానికి స్థానికులతో పాటు సత్తుపల్లి అగ్నిమాపక శాఖ స్పందించి మంటలు అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ఆ చుట్టుపక్కల వారు ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో స్పందించి మంటలు అదుపు చేసిన అగ్నిమాపక శాఖ కి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రేవంత్ సర్కార్ ఉంటుందో ..ఊడుతుందో!

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలు




వరంగల్,ఏప్రిల్18(జర్నలిస్టు వార్త): అబద్ధాల పునాదులపై నిర్మితమైన రేవంత్‌రెడ్డి సర్కార్ ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళన నడుమ ఊగిసలాడుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసత్యపు హామీలు, ఆరు గ్యారెంటీ-లంటూ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ సర్కార్ 16 నెలలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాలతో ఛీత్కరింపులకు గురవుతున్నదని ఆరోపించారు. మంత్రివర్గ విస్తరణ తర్వాత రాష్ట్రంలో ముఖ్యమంత్రి మారుడో... ప్రభుత్వం కూలుడో తప్పక జరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షకు మేరకు పురుడుపోసుకున్న గులాబీజెండా, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు, తెలంగాణవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అనతి కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు పెడితే అబాసుపాలవుతామన్న భావనతోనే ప్రభుత్వం సాహసం చేయడంలేదని మండిపడ్డారు. ఉద్యమ రథసారధి కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభలో ఏం అద్భుతాలు జరుగుతాయో.., గులాబీ బాస్ ఏం ప్రసంగిస్తాడోనని ప్రపంచమంతా ఎల్కతుర్తి సభ వైపే ఉరకలేత్తే ఉత్సాహంతో ఎదురు చూస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.

# పురవీధుల్లో తిరుగుతూ సిలువ మోసిన సహోదరీ సహోదరులు





**తల్లాడ/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం క్రైస్తవ సోదరులు శిలువ ప్రయాణంలో మార్గం పురవీధుల్లో తిరుగుతూ శిలువ మోసి క్రైస్తవ సోదరులకు సహోదరులు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఫాదర్ నిఖిల్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే క్రీస్తును శిలువ ఈ సెలవు దినం పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచరించబడుతుంది, తరచుగా పాసోవర్ పై యూదుల . దీనిని హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలువబడుతుంది, ఈ సందర్భంగా నిర్వహించిన గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ ప్రయాణంలో పాల్గొన్న విచారణ గురువులు, భక్తులు సహోదరీ సహోదరులు దీక్ష సోదరులు క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మసాగర్ మండలంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు -యేసు చూపిన మార్గంలో నడుచుకోవాలి.**

**ఫాదర్ ఫోరం జోసెఫ్. ఫాదర్ సుధాకర్**



**ధర్మసాగర్/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** అత్యంత పర్వదినంగా చేసుకునే పండుగల్లో గుడ్‌ఫ్రైడే ఒకటి. ఈ పండుగ సందర్భంగా ధర్మసాగర్ మండలంలోని 19 గ్రామాల్లో ఉన్న అన్ని ప్రార్థనా మందిరాల్లో ఏసుప్రభువును స్మరించుకుంటూ వేడుకలు భక్త సిద్దలతో పురవీధుల గుండా స్లీవా మార్గం శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా రోమన్ క్యాథలిక్ ధర్మసాగర్ విచారణ గురువులు కోరం జోసెఫ్. కరుణాపురం విచారణ గురువులు ఫాదర్ సుధాకర్ భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గుడ్ ఫ్రైడే ముఖ్య ఉద్దేశం యేసుక్రీస్తును సిలువపై వేసిన రోజును గుర్తు చేసుకోవడం, ఆయన మానవాళి కోసం చేసిన త్యాగాన్ని స్మరించుకోవడం మరియు ఆయన పునరుత్థానాన్ని ఆశ్రయించడం. క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన దినముగా పరిగణించబడుతుంది. గుడ్ ఫ్రైడే అనేది యేసుక్రీస్తును సిలువపై వేసిన రోజును గుర్తుచేస్తుంది. ఆయన తన ప్రాణాలను మానవాళి పాపాలను క్షమించడానికి అర్పించాడు యేసుక్రీస్తు తన ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మానవాళికి మంచి చేయాలని చూపించాడు. ఈ త్యాగం ప్రేమ, క్షమ మరియు రక్షణకు ప్రతీకగా సూచిస్తుంది. గుడ్ ఫ్రైడే తర్వాత వచ్చే ఈస్టర్ ఆదివారం యేసుక్రీస్తు పునరుత్థానాన్ని జరుపుతుంది. ఆయన మరణం మరియు పునరుత్థానం ద్వారా మానవాళికి పాపాలనుండి విముక్తి లభిస్తుందని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జీవించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు సిస్టర్స్ ఫాదర్స్ గుడి సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కరుణాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు



**ధర్మసాగర్/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** మండలం,కరుణాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు విచారణ గురువులు ఫాదర్ సుధాకర్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సాగాయి. వేడుకల భాగంగా, గ్రామ వీధులలో సిలువ మార్గ ప్రదర్శనను భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో గాదె తరుణ్ యేసుప్రభుగా నటించి, ప్రభువు గోల్గతా మార్గంలో ఎదుర్కొన్న త్యాగాన్ని జీవితం నింపిన నటనతో ప్రతిబింబించడంతో ప్రేక్షకులందరినీ కదిలించారు. అనంతరం హోలీ ల్యాండ్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరుణాపురం విచారణకు చెందిన క్రైస్తవులు, ఫాదర్స్, సిస్టర్స్ మరియు సంఘస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఫాదర్ సుధాకర్ ప్రసంగిస్తూ, ప్రభువు త్యాగాన్ని స్మరించుకునే ఈ రోజు ప్రతి ఒక్కరిలో ప్రేమ, క్షమ, సేవా భావాలను పెంపొందించాలన్నారు.

# ఇంకా ఎంతకాలం పట్టుకుంటారు?

## - గుడుంబా తయారీకి కారకులెవరు?

**వర్ధన్నపేట/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారులు రెండు మూడు రోజుల తేడాతో వరుసగా గుడుంబా విక్రయదారులను పట్టుకుంటున్నామని ప్రకటన విడుదల చేస్తున్నారు. శుక్రవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని డిసి తండాకు చెందిన మూడు మోహన్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై గుడుంబా తరలిస్తుంటే వర్ధన్నపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు అతన్ని పట్టుకున్నారు. డిసి తండా నుంచి అక్రమంగా గుడుంబా తరలిస్తుండగా 10 లీటర్ల గుడుంబా, ద్విచక్రవాహనం సీజ్ చేసి, గుడుంబాను స్వాధీనం చేసుకుని, కేసునమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ స్వరూప ఓ ప్రకటన ద్వారా తెలిపారు. దాదాపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుడుంబా పూర్తిస్థాయిలో నివారించేందుకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. అప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు 10 నుంచి 12 సంవత్సరాల వ్యవధిలో ఎంతోమందిపై కేసులు మోపి, వారి వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. వేలంపాట ద్వారా ఆ వెహికల్స్ విక్రయించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇంకా ఎంతకాలం పట్టుకునే ప్రయత్నాలు జరుగుతాయి? దీనికి సమయం సందర్భం ఏమీ



ఉండదా? ఇంత కాలమైనా, ప్రభుత్వాలు ఆదేశిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఎందుకు నివారించలేకపోతున్నారన్న వాదన ప్రశ్నార్థకమైంది. తయారీకి సంబంధించిన బెల్లం, పట్టిక ఇప్పటికీ కిరాణా షాపుల్లో విక్రయాలు జరుగుతున్నాయని ఈ సందర్భం ద్వారా అర్థమౌతుంది. అలాంటప్పుడు తయారుకి సంబంధించిన పదార్థాలను విక్రయించే వ్యాపారులపై ఎందుకు అధికారులు సోదాలు నిర్వహించడం లేదు?

గుడుంబా తయారీదారుడు గుడుంబా తయారీకి సామాగ్రిని ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు. ఆ తర్వాత తయారీదారుడు విక్రయించడానికి వెళ్లే క్రమంలో హఠాత్తుగా ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఎలా సాధ్యమౌతుంది. గుడుంబా తయారు చేసి సరిగ్గా అమ్మడానికి వెళుతున్న సమయంలో సమాచారం తెలుసుకుని పట్టుకుంటున్న ఎక్సైజ్ అధికారులకు గుడుంబా తయారుకి సంబంధించిన సామాగ్రి విక్రయాలపై సమాచారం లేకుండా పోయిందా? లేక కిరాణ షాపుల యాజమాన్లతో అవినాభావ సంబంధాలు ఉన్నాయా? తనిఖీలు చేయకపోవడానికి కారణాలేంటి? గుడుంబా తయారీదారులు గుడుంబా తయారీకి సంబంధించిన సామాగ్రిని తనకు తానుగా తయారు చేసుకోవడం ఎలాగో వీలు కాదు కదా? అలాంటప్పుడు విక్రయాలు జరుగుతున్నాయని స్పష్టమవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు?

### గుడుంబా తయారీకి కారకులెవరు?

యదేచ్ఛగా గుడుంబా తయారీ జరుగుతుంది. కాబట్టే గుడుంబా రవాణా చేస్తున్న క్రమంలో అధికారులు వారిని పట్టుకుంటున్నారు. అసలు నిజానికి వస్తే గుడుంబా తయారీ సామాగ్రిని విక్రయించేది, గుడుంబా తయారు చేస్తున్న వారు అధికారులకు తెలుసన్న ప్రచారం జరుగుతోంది. ఏ సమాచారం లేకుండానే కేవలం రవాణా చేస్తుండగా ఎలా పట్టుకుంటారు? ఎక్సైజ్ అధికారులపై ఇలా అనేక రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ముడుపులు ముడితే చాలు?

వర్ధన్నపేట ఎక్సైజ్ పరిధిలోని వర్ధన్నపేట, సంగెం, పర్వతగిరి, రాయపర్తి మండలాల పరిధిలో



విచ్చలవిడిగా గుడుంబా తయారీ జరుగుతుంది. అందుకు అధికారులు పెడుతున్న కేసులే దర్శనమౌతుంది. గుడుంబా తయారీకి చెందిన సామాగ్రిని విక్రయాలు, కొనుగోలు దారులు, గుడుంబా విక్రయించే వారు ఇలా ప్రతి ఒక్కరి సమాచారం ఎక్సైజ్ అధికారులకు తెలుసన్న ప్రచారం జరుగుతుంది. అయినప్పటికీ వారెవరిని ఎక్సైజ్ అధికారులు పట్టుకునే ప్రయత్నాలు చేసే ప్రసక్తి లేదు. ఎందుకంటే వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారులు తమ తరఫున ఒక వ్యక్తి అదే పనిగా మామూళ్ళు వసూలు చేయడానికి పంపిస్తారు. ఈ క్రమంలో ముడుపులు అందజేసిన వారు సేఫ్ జోన్ లో ఉంటారు. నిరాకరించిన వారు పట్టుబడతారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రొహిబిషన్ ఎక్సైజ్ వరంగల్ జిల్లా ఉన్నత అధికారులు గ్రామీణ ప్రాంతాల వారిగా జరుగుతున్న వ్యవహారాలపై దృష్టి పెట్టి, అక్రమాలకు తెరలేపుతున్న వారి గుట్టు రట్టు చేయాలని స్థానికులు కోరుతున్నారు .

# సిట్ ముందు విచారణకు హాజరైన ఉపేందర్ రెడ్డి

విజయవాడ, **ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పాత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డి (రాజ్ కసిరెడ్డి) తండ్రి ఉపేందర్‌రెడ్డి మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను విచారించారు. గురువారం ఉపేందర్‌రెడ్డి సిట్ ఎదుట హాజరవగా.. సుమారు 6 గంటలపాటు- అధికారులు విచారించారు. రాజ్ కసిరెడ్డి ఆచూకీ, ఆర్థిక లావాదేవీలు, ఆయనతో సంబంధాలున్న వ్యక్తుల గురించి ఆరాతీశారు. సిట్ అధికారులు ఏమడిగినా తనకేమి తెలియదని, గుర్తులేదని ఉపేంద్రరెడ్డి సమాధానాలిచ్చారు. దీంతో ఆయనను శుక్రవారం మరోసారి విచారించారు.

--------

# ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు

## తప్పులు ఎత్తిచూపుతూనే ఉంటా: భూమన

తిరుపతి,**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):**ఒక్క కేసు కాదు.. ఇలాంటివి మరో 100 కేసులు పెట్టినా తాను భయపడే వ్యక్తిని కానని టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు.. తనపై కేసులు పెట్టడంపై స్పందించిన ఆయన.. నాపై వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననం చేస్తే భయపడతాం అనుకుంటే మీ భ్రమ.. మీ తప్పుల్ని ఎత్తి చూపుతూనే ఉంటా, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటా.. తప్పుడు కేసులు పెట్టడం వల్ల భయపడిపోతాం అనేది మీ భ్రమ మాత్రమే అంటూ కౌంటర్ ఎటాక్ చేశారు.. కేసుల వల్ల నేను ధర్మం వైపు నిలబడకుండా పోవడం అన్నది ఎట్టి పరిస్థితుల్లో జరగు అన్నారు భూమన.. న్యాయం మా వైపు ఉంది, నాపై ఒక్క కేసు కాదు, ఇలాంటివి మరో 100 కేసులు పెట్టిన నేను భయపడే వ్యక్తిని కాను అన్నారు.ఇక, విద్యార్థి దశ నుంచి పోరాటాలు నుంచి వచ్చిన వాడిని.. ఏ తప్పు జరిగినా నేను నిలదీస్తూనే ఉంటాను అన్నారు భూమన.. మీ పాలనలో జరిగే అరాచకాలు ప్రశ్నించక పోతే పాపం అవుతుంది.. దేవుడ్ని అడ్డుపెట్టు-కుని తప్పుడు వాగ్దానాలు చేసి మీరు అధికారంలోకి వచ్చారు.. మీ పాలనలో 10 నెలలు కాలంలో టీ-టీ-డీ అప్రదిష్ట పాలు అయ్యింది.. రాష్ట్ర ప్రజలు, హిందువులు అందరూ గమనిస్తున్నారని అని వ్యాఖ్యానించారు టీ-టీ-డీ మాజీ చైర్మన్, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. కాగా, గోశాలలో ఆవుల మృతిపై అసత్య ఆరోపణలు చేశారని, భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని ఎస్వీయూ పోలీస్ స్టేషన్‌లో భూమనప కేసు నమోదు చేశారు.. భూమనపై ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు టీ-టీ-డీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్‌ల కింద భూమనపై ఎస్వీయూ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని, పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేసిన భూమనపై చర్యలు తీసుకోవాలని కోరారు

------

# సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

## నేషనల్ హెరాల్డ్ కేసుపై బండి సంజయ్

హైదరాబాద్,**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త)::** భారతదేశ రాజ్యాంగానికి సోనియా, రాహుల్ అతీతులా? చట్టాలు వీరికి ఎందుకు వర్తించకూడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. డూప్లికేట్ గాంధీ కుటుంబం అంటూ మరోమారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను లక్ష్యంగా చేసుకొని ఆయన విమర్శల వర్షం కురిపించారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకునేందుకు యంగ్ ఇండియా సంస్థ పేరుతో 50 వేల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న కుట్రలో ఈ కుటుంబం మునిగిపోయిందని ఆరోపించారు. ఇదంతా యూపీఏ హయాంలోనే బయటపడిందని, నిందితులు అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. ఇందులో మోదీ, బీజేపీ పాత్ర ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీకు వాటా ఉందని నమ్మితే, ధర్నా చేయాల్సింది -టె-న్ జనపథ్ (సోనియా ఇంటి ముందు) అని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరు అయినా జైలుకెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణలో వక్ఫ్

ఆస్తులపై జరుగుతున్న రాజకీయాల పట్ల బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒవైసీ కుటుంబం వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకొని లబ్ధి పొందుతుండగా, పేద ముస్లింలకు ఏ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆలయాలు, గురుద్వారా, క్రైస్తవ మత్సకారుల భూములపై కూడా వక్ఫ్ పేరు చెప్పి దోచుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ చేస్తున్న ఆందోళనకు రేవంత్ ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు. ఈ పరిణామాలను అడ్డుకోకపోతే తలెత్తే సమస్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒవైసీ నిర్వహించబోయే సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రామేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఎంఐఎంకు దూరంగా ఉండాలని చెబుతుండగా, వాస్తవంలో కాంగ్రెస్-ఎంఐఎం మధ్య గాఢమైన సహకారం ఉందని అన్నారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు తమ అంతరాత్మను నమ్ముకొని ఓటేయాలని సూచించారు. ఓటింగ్‌కు దూరంగా ఉంటే, హైదరాబాద్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.o

# డిప్యూటి సిఎం పవన్ పెద్ద మనసు

## గిరిజనుల ముఖాల్లో చిరునవ్వులు

### కాళ్లకు చెప్పులతో కనిపించిన గిరిజనులు



అమరావతి**ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త)::** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పెదపాడు గ్రామస్థులందరికీ చెప్పులు పంపిణీ చేశారు. ఇటీవల అడవితల్లి బాట అనే కార్యక్రమంలో భాగంగా పవన్ ఆదివాసీ గ్రామం పెదపాడులో పర్యటించిన సమయంలో పాంగి మిథు అనే వృద్ధురాలు పవన్‌కళ్యాణ్ కోసం నడిచి వచ్చి స్వాగతం పలికారు. ఆ వృద్ధురాలితో పాటు గ్రామంలోని అనేక మంది మహిళలు చెప్పులు లేకుండా ఉన్నట్లు ఆయన గుర్తించారు. వారిని కనీసం చెప్పులు లేకండా చూసి చలించి పోయారు. గ్రామంలో ఎంత మంది జనాభా నివసిస్తున్నారని స్థానిక అధికారులను అడిగారు. ఆ గ్రామంలో దాదాపు 345 మంది నివసిస్తున్నారని తెలుసుకున్నారు. వెంటనే వారందకీ ఏ సైజు చెప్పులు సరిపోతాయో తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాజాగా గురువారం గ్రామంలోని అందరికీ డిప్యూటీ- సీఎం కార్యాలయ సిబ్బంది చెప్పులు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ నుంచి బహుమతి అందుకున్న తర్వాత గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు. డిప్యూటీ సీఎంకు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా పవన్ సర్ వచ్చి మా పోరాటాలను గుర్తించారు. మరే ఇతర నాయకుడు మా సమస్యలను పట్టించుకోలేదు. మా గ్రామాన్ని సైతం ఎవ్వరూ సందర్శించలేదు. మా గ్రామాన్ని సందర్శించి తమ ఇబ్బందులను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని ఓ గ్రామస్థుడు భావోద్వేగానికి గురయ్యాడు. తమ కోసం ఏకంగా ఉప ముఖ్యమంత్రే చెప్పులు పంపడంతో వాటిని ధరించి సంతోషం వ్యక్తం చేశారు.ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్‌తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు గురువారం ప్రతి ఇల్లు తిరుగుతూ వాటిని పంపిణీ చేశారు. తమ కష్టం తెలుసుకొని.. చొరవ తీసుకొని తీర్చిన పవన్‌కల్యాణ్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి

## - హైకోర్టు చీఫ్ జస్టిస్ జస్టిస్ సుజోయ్ పాల్







**హనుమకొండ/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి, శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్లతో 3 రోజుల శిక్షణ కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూ ఏ వివాదమైనా ఒక వ్యక్తికి వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తుల సమూహాల మధ్యనో ఏర్పడుతుందని అన్నారు.అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సుహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని పేర్కొన్నారు. సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు, తల్లిదండ్రులు పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఇగోలు ఏర్పడి వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని అన్నారు. వివాదాలను సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.న్యాయస్థానాలలో కేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు బి వి నిర్మల గీతాంబ, సిహెచ్ రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్ హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం. సాయి కుమార్, క్షమా దేశ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

## రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి -కర్నాటక సిఎం సిద్దరమాయ్యకు రాహుల్ లేఖ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు. గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు.

ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్దరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

# వైఎస్ జగన్‌కు కేసులో ఈడీ దూకుడు

## రూ.800 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్ -ఎంపిగా క్విడ్‌ప్రోకు పాల్పడినట్లు ఆరోపణలు




న్యూఢిల్లీ,, **ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త)::** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ. 800 కోట్ల విలువైన భూములు, షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 - 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలను ఈడీ అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించారు. ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. 2009-2010- 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది.పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు- జప్తు చేసినట్లు- ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు- ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ధి పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ధి చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టుందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

### హైదరాబాద్ అభిమానులకు షాకింగ్ న్యూస్!

# పాట్ కమిన్స్ ఐపీఎల్ మధ్యలోనే ఇంటిదారి!!



2025 ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన ఇంకా కొనసాగుతూనే ఉంది. రీసెంట్‌గా పంజాబ్‌పై విజయంతో ట్రాక్ ఎక్కిందనుకునే లోపే తాజాగా ముంబయితో మ్యాచ్‌లో డీలా పడింది. దీంతో 7 మ్యాచ్‌ల్లో కేవలం రెండు విజయాలతో పట్టికలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఇకపై మ్యాచ్‌లన్నీ నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితిలో హైదరాబాద్ అభిమానులకు షాకింగ్ న్యూస్! జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ ఐపీఎల్ మధ్యలోనే భారత్ వీడిచి ఆస్ట్రేలియాకు వెళ్లిపోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కమిన్స్ భార్య సోషల్ మీడియాలోషేర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. కమిన్స్ సతీమణి బెక్కీ కమిన్స్ ప్రస్తుతం భారత్‌లో ఉంటూ సన్‌రైజర్స్ టీమ్‌ను ప్రోత్సహిస్తోంది. తాజాగా ఆమె ఇండియాను వీడిచి వెళ్లిపోతున్నట్లు శు క్రవారం ఓ పోస్ట్ షేర్ చేసింది. 'గుడ్ బై ఇండియా. ఈ అందమైన దేశానికి రావడాన్ని ఎప్పుడూ ఇష్టపడతాం' అని పోస్ట్‌కు క్యాప్షన్ రాసుకొచ్చింది. అయితే ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఈ ఫొటోలో కమిన్స్ కూడా ఉన్నాడు. అంతేకాకుండా లగేజ్ కౌంటర్ వద్ద నిల్చొని ఉన్న కమిన్స్ ఫొటోను కూడా మరో పోస్ట్‌లో షేర్ చేసింది. 'కమిన్స్ లగేజ్ ఎల్లప్పుడూ ఎక్కువగానే ఉంటుంది' అని క్యాప్షన్ జోడించింది. దీంతో భార్యతోపాటు కమిన్స్ కూడా ఐపీఎల్ మధ్యలోనే ఇండియా విడిచి వెళ్లిపోతున్నాడంటూ ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలోనే సన్‌రైజర్స్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. జట్టును ఇలాంటి పరిస్థితుల్లో వదిలి వెళ్లకూడదంటూ కామెంట్ చేస్తున్నారు. అయితే కమిన్స్ భారత్ విడిచి ఎక్కడకు వెళ్లడం లేదని తెలుస్తోంది. అతడు తన భార్యకు సెండాఫ్ ఇవ్వడం కోసమే ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లినట్లు సమాచారం. మరోవైపు కమిన్స్ జట్టను వీడడంపై కూడా సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఎటువంటి అప్డేట్ ఇవ్వలేదు. అందుకే కమిన్స్ మిగిలిన సీజన్‌లో జట్టుతోనే ఉండే ఛాన్స్ ఉంది. కాగా, గురువారం ముంబయితో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 40 పరుగులు టాప్ స్కోరర్. అనంతరం ఈ లక్ష్యాన్ని ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. విల్ జాక్స్ (36), రికెల్‌టన్ (31), రోహిత్ (26), సూర్య (26), పాండ్య (21), తిలక్ (21లి) ఫర్వాలేదనిపించారు.

# చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి డివాల్డ్ బ్రెవిస్



చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు అదిరే న్యూస్. గాయం కారణంగా టోర్నీకి దూరమైన పేసర్ గుర్జప్‌నీత్ సింగ్‌కు రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని సౌతాఫ్రికా 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ డివాల్డ్ బ్రెవిస్ భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. బ్రెవిస్‌ను చైన్నై రూ.2.2 కోట్ల ధరకు తీసుకుంది. దీంతో ప్రస్తుత సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు బ్రెవిస్ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. 81 టీ20లు ఆడిన బ్రెవిస్ 1787 పరుగులు చేశాడు. ఇందులో 162 స్కోర్ అత్యధికం. ఇక 2022లో ఐపీఎల్‌లో అడుగుపెట్టిన బ్రెవిస్ మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 10మ్యాచ్‌ఆడిన ఈ యంగ్ డైనమిక్ 230 పరుగులు చేశాడు. టీ 20ల్లో దూకుడుగా ఆడడం బ్రెవిస్ స్పెషాలిటీ. క్రీజులో ఉన్నంతసేపు ధనాధన్ షాట్లతో అలరిస్తుంటాడు. దీంతో ఈ చిచ్చర పిడుగు బ్రెవిస్‌కు 'బేబీ ఏబీడీ' అనే పేరు వచ్చింది.బ్రెవిస్ రాకతో చెన్నై జట్టు బ్యాటింగ్ బలం పెరగనుంది. అటు ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఇకపై ఆడనున్న మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నారు. అయితే గతేడాది జరిగిన మెగా వేలంలో డివాల్డ్ బ్రెవిస్‌ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఈ యంగ్ స్టర్ అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. తాజాగా గుర్జప్‌నీత్ సింగ్ గాయంతో దూరం కాగా, బ్రెవిస్‌కు మళ్లీ ఐపీఎల్ ఆడే ఛాన్స్ దక్కింది. అయితే రిప్లేస్‌మెంట్‌లో బ్రెవిస్‌ను తీసుకోవాలన్నది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది! కాగా, చెన్నై తమ తదుపరి మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌ను ఢీ కొట్టనుంది. ఆదివారం (ఏప్రిల్ 20) వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ప్రస్తుత ఐపీఎల్‌లో చెన్నై పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడగా, అందులో సీఎస్కే రెండే విజయాలు నమోదు చేసింది. ఫలితంగా 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు (10వ స్థానం)లో ఉంది. ఈ సీజన్‌లో చెన్నై ఇప్పటికే సగం మ్యాచ్‌లు ఆడేసింది. ఇక ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే ఇకపై ఆడనున్న ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింట్లో నెగ్గాల్సిందే!



# ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి

వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు
అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో వ్యూహాలు రచించడం, సరదా చర్యలతో ఉండటమే కాదు.. సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు కోపంగా కూడా ప్రవర్తిస్తాడన్న సంగతి తెలిసిందే. అందరిముందే వారిని గట్టిగా తిడుతూ కూడా కనిపిస్తంటాడు. అలా 2024లో ఇంగ్లాండ్ తో టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో అతడు.. టీమ్ మేట్స్‌ను ఫ్రస్టేషన్‌తో అన్న మాటలు స్టంప్ మైకులో రికార్డై తెగ వైరల్ అయ్యాయి. తాజాగా ఆ సందర్భాన్ని గుర్తు చేసుకున్న హిట్ మ్యాన్.. అలా ఎందుకు అన్నాడో వివరించాడు."మీరేమైనా గార్డెన్‌లో వాకింగ్ కు వచ్చారా.." అంటూ సహచర ఆటగాళ్లను తీవ్ర స్వరంతో మందలించాడు రోహిత్ శర్మ. దాని గురించి మాట్లాడుతూ.. "ఆరోజు వైజాగ్‌లో మ్యాచ్. అప్పుడు ఓవర్ ముగిసిన సమయంలో మా ఆటగాళ్లు.. ఏదో గార్డెన్ లో వాకింగ్‌కు వచ్చినట్లుగా ప్రశాంతంగా అటు ఇటు తిరుగుతున్నారు. ఒక్కరు కూడా పరిగెత్తడం లేదు. మైదానంలో చురుగ్గా అస్సలు కనిపించలేదు. నేను స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్నాను. మ్యాచ్ ఎక్కడ చేజారిపోతుందేమోనని అనిపించింది. అది మాకు ఎంతో ముఖ్యమైన గేమ్. మేం గెలిచి తీరాల్సిన మ్యాచ్ అది. అందుకే ఈరోజు అందరూ ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి అని అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను. కానీ వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు. దీంతో రెండు మూడు ఓవర్లు చూశా. క్రికెట్ ఇలా ఆడకూడదు. అందుకే నాకు కోపం వచ్చింది. ప్రత్యర్థి జట్టు భాగస్వామ్యాలను విడదీయాలని చెప్పాను. అలాంటి పరిస్థితుల్లో అందరూ కలిసి శ్రమిస్తేనే ఫలితం వస్తుంది. కానీ అప్పుడు మా వాళ్లంతా ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నట్లు కనిపించింది. అందుకే అలా అన్నాను" అని రోహిత్ శర్మ అప్పుడు జరిగిన సంఘటనను వివరించాడు.ప్రస్తుతం రోహిత్ శర్మ.. ఐపీఎల్ 2025లో సరైన ప్రదర్శన చేయట్లేదు. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటివరకు 6 మ్యాచ్‌లలో 13.67 సగటుతో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. ఇక రీసెంట్ గా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో కూడా రోహిత్ భారీ స్కోర్ చేయలేకపోయాడు. 16 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఉన్నది కాసేపే అయినా తనదైన స్టైల్ లో దూకుడుగా అదిరిపోయే షాట్లు ఆడాడు. అందులో 3 సిక్సర్లు కూడా ఉన్నాయి.

# చాహల్ చాలా ఇష్టం!

## పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇటీవలే కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై అత్యంత స్వల్ప స్కోరును (112) కాపాడుకుని అదిరే విజయాన్ని సాధించింది. ఈ మ్యాచులో చాహల్ 4/28 దెబ్బకు కేకేఆర్ 95 పరుగులకే చాపచుట్టేసింది. దీంతో చాహల్ పై పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా ప్రశంసల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే 2009లో తామిద్దరు కలిసి దిగిన ఫొటోను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్ వైరల్ గా మారింది. అలానే ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో కలిసి పంజాబ్ మ్యాచ్ ఆడుతోన్న సందర్భంగా చాహల్ తో కలిసి చేసిన చిట్ చాట్ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో కూడా ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది."ఎలా మొదలైంది ఇప్పుడు ఎలా సాగుతోంది. అప్పట్లో 2009లో కింగ్స్ కప్ సందర్భంగా చాహల్ ను కలిశాను. అప్పుడు నేను క్రికెట్ కు కొత్త. అతనేమో అండర్ 19 క్రికెటర్. ఇన్నేళ్ల ప్రయాణంలో అతడు అద్భుతమైన క్రికెటర్ గా ఎదిగాడు. అతడి పోటీతత్వం నాకు నచ్చుతుంది. అందుకే అతడు నా జట్టులో ఉండాలని అనుకుంటాను. నేను చాహల్ కు బిగ్ ఫ్యాన్. ఎందుకంటే గత మ్యాచులోని అతడి ప్రదర్శనే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా అతడు ఇలానే రాణిస్తున్నాడు." అని క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది ప్రీతి జింటా.

# పంజాబ్‌దే మ్యాచ్.. స్వంత గడ్డపై ఆర్సీబీకి మరో ఓటమి



స్వంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మరో ఓటమి ఎదురైంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆర్సీబీపై పంజాబ్ కింగ్స్ సునాయాస విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో విజయం సాధించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.
స్వంత గడ్డపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మరో ఓటమి ఎదురైంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ఆర్సీబీపై పంజాబ్ కింగ్స్ సునాయాస విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో విజయం సాధించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. పంజాబ్ కింగ్స్ లెవెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ) జట్లు ఈ రోజు (ఏప్రిల్ 18) బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడ్డాయి. ఈ విజయంతో పంజాబ్ పాయింట్ల పట్టికలో ఏకంగా రెండో స్థానానికి ఎగబాకింది. టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ పంజాబ్ బౌలర్లు అందరూ రాణించారు. పంజాబ్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. టిమ్ డేవిడ్ (50 నాటౌట్), కెప్టెన్ రజత్ పటీదార్ (23) తప్ప మిగిలిన బ్యాటర్లు ఎవరూ పది పరుగులు కూడా చేయలేకపోయారు. దీంతో ఆర్సీబీ నిర్ణీత 14 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 95 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్, ఛాహల్, బ్రార్, జాన్సన్‌కు రెండేసి వికెట్లు తీసుకున్నారు. జేవియర్ ఒక్క వికెట్ తీశాడు.
96 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కూడా ఆరంభంలో త్వరగా వికెట్లు కోల్పోయింది. హాజెల్ వుడ్ (3/14) రాణించడంతో పంజాబ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ (13), ప్రియాంశ్ (16), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (6), జాస్ ఇంగ్లీష్ (14) త్వరగానే అవుటయ్యారు. అయితే, లక్ష్యం తక్కువగా ఉండడంతో నేహల్ వధేరా (33) సమయోచితంగా రాణించి పంజాబ్‌కు విజయం అందించాడు. దీంతో పంజాబ్ 12.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఇది పంజాబ్‌కు ఈ సీజన్‌లో ఇది ఐదో విజయం. ఆర్సీబీకి మూడో పరాజయం.



హాజెల్ వుడ్
(3/14)

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
శనివారం 19 ఏప్రిల్ 2025

# వివాదంలో 'జాట్'...

## హీరో సన్నీ డియోల్, రణ్‌దీప్ హుడాపై కేసు నమోదు!



బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ నటించిన తాజా చిత్రం 'జాట్' వివాదంలో చిక్కుకుంది. ఈ మూవీలో నటించిన సన్నీ డియోల్‌తో పాటు రణ్‌దీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్‌పై కేసు నమోదైంది. జాట్ సినిమాలోని ఓ సన్నివేశంలో మతపరమైన మనోభావాలను దెబ్బతీశారనే ఆరోపణలపై తాజాగా జలంధర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఈ చిత్రాన్ని టాలీవుడ్ దర్శకుడు గోపిచంద్ మలినేని తెరకెక్కించిన విషయం తెలిసిందే. దీంతో ఆయనతో పాటు నిర్మాతలపైన కూడా కేసు పెట్టారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 299 ప్రకారం కేసు నమోదైనట్లు సమాచారం.ఇక, ఏప్రిల్ 10న విడుదలైన జాట్ చిత్రంలో క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీసే రీతిలో ఓ సన్నివేశం ఉన్నట్లు ఫిర్యాదుదారుడు తెలిపారు. యేసు క్రీస్తును అగౌరవపరుస్తున్న రీతిలో సీన్ ఉన్నట్లు ఆయన ఆరోపించారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలు ఉన్న ఈ పవిత్ర మాసంలో కావాలనే ఈ మూవీని విడుదల చేశారని, క్రైస్తవుల్లో ఆగ్రహాన్ని తెప్పించి, దేశంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేశారని, అందుకే దర్శకుడు, నిర్మాత, రచయితపై కేసు పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇక ఈ యాక్షన్ చిత్రంలో వినీత్ కుమార్ సింగ్, సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా, ప్రశాంత్ బజాజ్, జరీనా వహాబ్, రమ్యకృష్ణ, జగపతి బాబు వంటి భారీ తారాగణం నటించారు. రణదీప్ హుడా ప్రతినాయకుడిగా కనిపించారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదలైంది. మొదటి వారాంతంలో బాక్సాఫీస్ వద్ద రూ. 32 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

# కేజీఎఫ్ బ్యూటీ ఈసారి గట్టిగా కొట్టాల్సిందే!

కేజీఎఫ్ మూవీతో సినీ ఇండస్ట్రీకి శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా పరిచయమైన విషయం తెలిసిందే. బీటెక్ చదివిన అమ్మడు.. కొంతకాలంపాటు జాబ్ చేసి రిజైన్ చేసింది. ఆ తర్వాత మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసి.. పలు యాడ్స్ లో అలరించిందనే చెప్పాలి. అదే సమయంలో మిస్ కర్ణాటక, మిస్ సూపర్ నేషనల్ సహా పలు టైటిల్స్ ను దక్కించుకుంది. అప్పుడే ఆమె పిక్స్ చూసిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్.. ఆడిషన్స్ కు పిలిచారు. ఆ తర్వాత హీరోయిన్ గా సెలెక్ట్ చేశారు. అయితే ప్రశాంత్ నీల్, రాకింగ్ స్టార్ యష్ కాంబినేషన్ లో వచ్చిన కేజీఎఫ్ సిరీస్ చిత్రాలు ఎలాంటి హిట్ అయ్యాయో స్పెషల్ గా చెప్పనక్కర్లేదు. ఆ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ గా శ్రీనిధి శెట్టినే యాక్ట్ చేసింది. ౦ండు సినిమాలకు గాను ఏడేళ్లపాటు కేటాయించిన శ్రీనిధి.. ఓ రేంజ్ లో పాపులారిటీ సొంతం చేసుకుంది. స్టార్ డామ్ కూడా దక్కించుకున్నా దాన్ని కాపాడుకోలేకపోయిందనే చెప్పాలి. కేజీఎఫ్ సినిమా తర్వాత విక్రమ్ చియాన్ మూవీ కోబ్రాలో ఆమె నటించగా, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ గా మారింది. దీంతో అమ్మడికి అవకాశాలు తగ్గిపోయాయి. రెండు ఇండస్ట్రీ హిట్స్ కొట్టినా.. ఆమె ఇంటి తలుపును ఛాన్స్ లు తట్టలేదు. ఆ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మూవీ తెలుసు కదాలో హీరోయిన్ గా సెలెక్ట్ అయింది. నీరజ కోన దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాతో టాలీవుడ్ డెబ్యూ ఇచ్చేందుకు సిద్ధమైంది అమ్మడు. రివర్స్ గేర్ ప్రస్తుతం షూటింగ్ జరుగుతుండగా,.. ఇంకా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయలేదు. అయితే తెలుసు కదా కన్నా ముందే హిట్ -3 మూవీతో టాలీవుడ్ లో సందడి చేయనుంది. నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను కాంబినేషన్ లో రూపొందుతున్న ఆ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆడియన్స్ లో ఓ రేంజ్ లో హోప్స్ ఉన్నాయి. దీంతో మూవీ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే హిట్-3లో శ్రీనిధికి మంచి ప్రాధాన్యం ఉన్న రోల్ దక్కి.. మూవీ బ్లాక్ బస్టర్ విజయం సాధిస్తే ఆమె కెరీర్ స్వింగ్ లోకి వెళ్లే అవకాశాలు ఫుల్ గా ఉన్నాయి. తెలుగులో వరుస ఛాన్స్ లు అందుకునే స్కోప్ కూడా ఉంది. కాబట్టి గట్టి హిట్ కొట్టాల్సిందేనని అంతా అంటున్నారు. మరి హిట్-3 మూవీ ఎలా ఉంటుందో.. శ్రీనిధికి ఎలాంటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి



# బద్రీ..రీ రిలీజ్‌కు సన్నాహాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.



# తారక్‌పై రాజమౌళి ప్రశంసలు



'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి మీడియాతో మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ సినిమాలో ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. "ఆర్ఆర్ఆర్ సినిమాలోని కొమురం భీముడో పాటలో తారక్ అద్భుతంగా నటించాడు. ఈ పాటలో అతను శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు"అని అన్నారు. ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లో అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలాఉండగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో వచ్చిన బ్లాక్‌బస్టర్ ఫాంటసీ వండర్ మూవీ యమ దొంగ. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్‌తో తెరకెక్కిన 'యమ దొంగ'తో రాజమౌళి సత్తా చాటారు. ఇక ఇందులో మోహన్ బాబు ఓ ముఖ్యమైన పాత్రలో నటించారు. అయితే మే 20న తారక్ పుట్టినరోజు కాగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా మళ్లీ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రింట్ 4కేలో రీ మాస్టర్ చేయడం జరిగింది. ఇప్పుడు 'యమదొంగ' సరికొత్తగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది.

# నాకు గుడి కట్టండి...

## ఫ్యాన్స్ ను కోరుతున్న ఊర్వశి రౌతేలా



బాలీవుడ్ నటి, ఐటమ్ బాంబ్ ఊర్వశి రౌతేలా మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తెలుగులో 'వాల్తేరు వీరయ్య', 'స్కంద' వంటి చిత్రాల్లో ప్రత్యేక గీతాల్లో నర్తించి గుర్తింపు పొందిన ఈమె, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఉత్తర భారతదేశంలో తన పేరు మీద ఒక గుడి ఉందని, అదే విధంగా దక్షిణాదిలో కూడా అభిమానులు తనకు గుడి కట్టాలని కోరుకుంటున్నానని ఆమె పేర్కొనడం వివాదానికి దారితీసింది.ఇటీవల ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఊర్వశి రౌతేలా మాట్లాడుతూ, "నార్త్ ఇండియాలో నా పేరు మీద ఒక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్న ఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్‌లో చిరంజీవి సినిమాతో ఎంట్రీ ఇచ్చి, వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు రావడంతో నాకు ఇక్కడ కూడా అభిమానులు ఏర్పడ్డారు. ఉత్తరాదిలో లాగే దక్షిణాదిలో కూడా నా అభిమానులు గుడి కట్టాలని కోరుకుంటున్నాను," అని అన్నారు.ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆమె ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తుండగా, మరికొందరు ఆమె వ్యాఖ్యలు అతిశయోక్తిగా ఉన్నాయని, ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా 'తనకు గుడి కట్టాలి' అని కోరడంపై తీవ్ర స్థాయిలో ట్రోలింగ్ జరుగుతోంది.

గతంలో కూడా ఊర్వశి రౌతేలా కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సందర్భాలున్నాయి. తాను నటించిన సినిమా వంద కోట్లు వసూలు చేసిందని, అదే సమయంలో విడుదలైన కియారా అద్వానీ సినిమా ఫ్లాప్ అయిందని ఆమె చేసిన వ్యాఖ్యలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. తాజాగా గుడికి సంబంధించిన వ్యాఖ్యలతో ఆమె మరోసారి వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.

# ఓటిటిలోకి విక్రమ్ యాక్షన్ థ్రిల్లర్..

తమిళ హీరో చియాన్ విక్రమ్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'వీర ధీర శూరన్ పార్ట్ 2'. అరుణ్ కుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో దుషార విజయన్ హీరోయిన్‌గా నటించింది. విజయ్ సేతుపతి, ఎస్ జే సూర్య, సూరజ్ వెంజర కీలక పాత్రలో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా కోలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకుంది. థియేటర్లలో విడుదలై నెల రోజులు కాకముందే ఇప్పుడీ చిత్రం ఓటీటీలోకి రాబోతోంది. ఏప్రిల్ 25 నుంచి ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది.

